సూర్య 18 వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 25, నవంబర్ 2024 పేజీలు - 8


# యాదగిరి కొండ పైన ట్రాఫిక్ నియంత్రణను చేపట్టిన ఎస్పీఎఫ్ సిబ్బంది



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట ఆలయానికి కార్తీక మాసం ఆదివారం కావటంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కొండ పై వాహనాల రద్దీ పెరిగింది, వాహనాల సంఖ్యను దృష్టిలోఉంచుకొని వాటిని అదుపు చేస్తూ, భక్తులకు ఏటువంటి ఇబ్బందులు లేకుండా పార్కింగ్ ఏర్పాటు చేసారు. శేషగిరి, శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య ఎస్పీఎఫ్ సిబ్బంది ఉన్నారు.

# హనుమాపురంలో టిడిపి సభ్యత్వ నమోదు

## హాజరైన టిడిపి భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ కుందారపు కృష్ణాచారి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : భువనగిరి మండలంలోని హనుమపురం గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి భువనగిరి పార్లమెంటు కన్వీనర్ కుందార కృష్ణాచారి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరై, ప్రారంభించి, మాట్లాడారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం లో సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పూర్వ వైభవం వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు కల్లూరు నవీన్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి రేగు బీరప్ప, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఎనబోయిన కనకరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుత నరసింహ లు పాల్గొన్నారు.

# చింతలపాలెం మండల అభివృద్ధికి 32.97 కోట్లు

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- రహదారులకు 25 కోట్ల రూపాయలతో శంకుస్థాపన
- ప్రభుత్వ కార్యాలయాలకు 7.97 మంజూరు చేస్తున్నట్టు వెల్లడి



చింతలపాలెం, మేజర్‌న్యూస్ : చింతలపాలెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కి నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ మల్లారెడ్డిగూడెం, కిష్టపట్టే ప్రజలకి నాకు 30 సంవత్సరాల నుంచి అనుబంధం ఉందని నన్ను ఆరుసార్లు ఎమ్మెల్యే ఒకసారి ఎంపీగా నన్ను ఆదరించారని మీ అభివృద్ధి నా బాధ్యతగా భావించానని గతంలో నా హయాం లోనే చింతలపాలెం, కిష్టపట్టికి రోడ్లు మంజూరయ్యాయని లిఫ్టులు కూడా మంజూరు చేయించింది నేనేనని ప్రభుత్వం మారడంతో అభివృద్ధి ఆగిందని ఎనిమిది సంవత్సరాల క్రితం ఏర్పడ్డ ఈ చింతలపాలెం మండలానికి ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు మంజూరు చేయలేదని,చాలీచాలని అద్దే రూముల్లో ప్రభుత్వ కార్యాలయాలు నిర్వహించారని ఇప్పుడు మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం వచ్చిందని ఇక అభివృద్ధికి తిరుగుండదని మొదటి భాగం గానే చింతలపాలెం మండలానికి 32.97 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నామని చింతలపాలెం మండలం కేంద్రానికి ముఖ్య అనుసంధానమైన మేళ్లచెరువు చింతలపాలెం రోడ్ అభివృద్ధికి పది కోట్ల మంజూరు చేశామని, పిఆర్ ఫ్యాక్టరీ నుండి కిష్టాపురం రోడ్డు కొరకు 15 కోట్లు ప్రభుత్వ కార్యాలయాలైనటువంటి ఎమ్మార్వో ఆఫీస్‌కు 2.62కోట్లు, ఎంపీడీవో ఆఫీస్ కు 2.98కోట్లు, పోలీస్ స్టేషన్ కు 2.38కోట్లు మంజూరు చేశామని ఈ ప్రాంత అభివృద్ధి నాకు ముఖ్యమని, ఈ ప్రాంత ప్రజల సహకారానికి కృతజ్ఞతలు తెలియజేయడానికే చింతలపాలెం వచ్చానని, మండలంలో ఉన్న ప్రతి లిఫ్ట్ నడిపించే బాధ్యత తీసుకుంటానని దానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో సూర్యపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, హుజూర్‌నగర్ ఆర్డివో శ్రీనివాసులు, ఆర్అండ్‌బి ఎస్ఈ సత్యనారాయణ రెడ్డి, ఈఈ సీతారాం, డిఈ పవన్ కుమార్, ఎఈ సతీష్ కుమార్, తహసిల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపిడిఓ భూపాల్ రెడ్డి, ఆర్ ఐ వాసుదేవరావు, అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, చింతపాలెం మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కౌలు చెల్లించి ఆలయ నిర్వహణకు సహకరించాలి



హుజూర్ నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయానికి చెందిన వ్యవసాయ భూములు సేద్యం చేసుకుంటున్న కౌలు రైతులు వెంటనే కౌలు చెల్లించి ఆలయ నిర్వహణకు సహకరించాలని ఆలయ ఈవో, ఆలయ పాలక మండలి సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరంలో కూడా కౌలు రైతులు కౌలు చెల్లించక పోవడం వల్ల దేవాలయంలో స్వామివారికి నిత్య నైవేద్యం, ఉత్సవాలు జరుపుటకు అప్పులు చేసి నిర్వహించాల్సి వస్తుందిని తెలిపారు. ఆలయ సిబ్బంది జీత భత్యాలు లేక ఇబ్బందులు పడాల్సి వస్తుంద న్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో పంటలు పండినందున రైతులు వెంటనే కౌలు చెల్లించి దేవస్థాన నిర్వహణకు సహకరించి అప్పుల బారిన పడకుండా చూడాలన్నారు.

# ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సుడిగాలి పర్యటన

## అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, కార్తీక వనభోజనాలలో, శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే





కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతమ్మ ఆదివారం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, పలుకుల సంఘాల వనభోజన కార్యక్రమాలలో,శుభ కార్యాలలో పాల్గొన్నారు. ఉదయం 11 గంటలకు కోదాడ రాజధాని థియేటర్ సమీపంలో ప్రధాన రహదారిపై ఏర్పాటుచేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం రామిరెడ్డి పాలెం రోడ్డు నందు మామిడి తోటలో పెరికె సంఘం కార్తిక మాస వనభోజనాల లోఅనంతరం రామిరెడ్డి పాలెం రోడ్డు నందు మామిడి తోటలో ఆర్యవైశ్య సంఘం కార్తీక మాస వనభోజనాలలో అక్కడినుండి కొమరబండ బైపాస్ వద్ద మామిడి తోటలో గౌడ సంఘం కార్తీక మాస వన భోజనాలలో, ఆ తరువాత తమ్మర మామిడి తోటలో పద్మశాలి సంఘం కార్తీకమాస వనభోజనాలలో పాల్గొన్నారు. అదేవిధంగా కోదాడ పట్టణం లోని ఎమ్మెస్ బ్యాంకెట్ హాల్ నందు ఎంఈఎఫ్ ఉద్యోగుల సమావేశంలో పాల్గొన్నారు. అక్కడనుండి కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. సాయంత్రం నాలుగు గంటలకు కోదాడ మండల పరిధిలోని గణపవరం లో బీటీ రోడ్ల కు శంకుస్థాపన చేశారు. అనంతరం హుజూర్‌నగర్ శివారులోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో కలిపి పాల్గొన్నారు. పిసిసి మెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పలువురు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 29న దీక్ష దివాసును జయప్రదం చేయండి

## రవీంద్ర కుమార్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా పార్టీ కార్యాలయంలో ఈనెల 26న ముఖ్య కార్యకర్తలతో సన్నాహక సమావేశం. నల్లగొండ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ మాజీ జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి చిరుమర్తి లింగయ్య, కల్లుగీత రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్యతో కలిసి నల్గొండ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో రవీంద్ర కుమార్ మాట్లాడుతూ కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష కూర్చోవడంతో తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా అప్పటి కేంద్ర ప్రభుత్వంపై తీవ్రమైన వత్తిడి వచ్చి తప్పని పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రం ప్రకటించారని అందుకే ఈనెల 29వ తేదీన., పెద్ద ఎత్తున నల్లగొండలో దీక్ష దివస్. ఏర్పాటు చేస్తున్నామని దీనికి సన్నాహకంగా ఈనెల 26వ తేదీన. మధ్యాహ్నం రెండు గంటలకు.. నల్గొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నల్గొండ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేశామని.. ఈ సమావేశానికి నల్గొండ జిల్లాలోని ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు,, అనుబంధ సంఘాల ప్రతినిధులు. ముఖ్య కార్యకర్తలు తప్పకుండ ఈ సమావేశంలో పాల్గొనవలసిందిగా కోరుతున్నామని తెలియజేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపై అమానుషంగా ప్రవర్తిస్తుందని.. లగచర్ల గిరిజన రైతులపై... అక్రమ కేసులు బనాయించి... ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తుందని .. ప్రభుత్వం.. రైతులపై ధమనకాండను మానుకోవాలని, హితవు పలికారు. మాజీ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అలవికాని హామీలు ఇచ్చి... వాటి నెరవేర్చలేక హైదరాబాదులో హైడ్రా డ్రామా నడుపుతున్నారని.. ముఖ్యమంత్రి పక్క రియల్టర్‌గా పని చేస్తున్నారని ఎంతో కష్టపడి.. హైదరాబాదును అభివృద్ధి చేస్తే నేడు హైదరాబాద్ బ్రాండ్ సర్వనాశనం చేశారని, రియల్ ఎస్టేట్ బిజినెస్ కుదేలైందని ప్రభుత్వ తీరు వల్ల హైదరాబాదులో భూములు కొనే వారు అమ్మేవారు లేకుండా పోయారని.. ఇది తెలంగాణ రాష్ట్రానికి భారీ నష్టం కలగ జేస్తుంది అన్నారు. కెసిఆర్ ఆమరణ దీక్ష వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని.. ఈనెల 29న దీక్షా దివస్ ఏర్పాటు చేశామని ఈ సభలో అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో.. మాజీ ఆర్ వో మాలే శరణ్య రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, నల్గొండ మండల పార్టీ అధ్యక్షుడు దేప వెంకటరెడ్డి, కౌన్సిలర్ మారవుని గణేష్.. మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు, కొండూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రి.. గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, సీనియర్ నాయకులు మైనం శ్రీనివాస్, బడుపుల శంకర్ కందుల లక్ష్మయ్య, తవిటి కృష్ణ,బొజ్జ వెంకన్న మాజీ సర్పంచ్ జంగయ్య, శంషుద్దీన్, గంజి రాజేందర్, ఊట్కూరు సునంద రెడ్డి, మెండు చంద్రశేఖర్ రెడ్డి, వివేక్ పాల్గొన్నారు.

# మతి స్థిమితం లేనీ వ్యక్తి ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి

మునుగోడు, మేజర్‌న్యూస్ : మతి స్థిమితం లేనీ వ్యక్తి ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందిన సంఘటన మండలంలోని చోల్లేడు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం చోల్లెడు గ్రామానికి చెందిన దోటి సత్తయ్య(31) చిన్నప్పటి నుండి మతి స్థిమితం కోల్పోయి ఊరిలో తిరుగుతూ రెండు మూడు రోజులకు ఒకసారి ఇంటికి వచ్చేవాడు.రోజు మాదిరిగా ఈ నెల 21న ఉదయం 9 గంటల సమయంలో ఇంటి నుండి వెళ్ళిపోయి తిరిగి రాకుండా ఆదివారం ఉదయం 6:30 సమయంలో చోళ్ళేడు గ్రామ శివారులోని పెద్దమ్మ గుడి సమీపంలో చోళ్ళేడు కల్వకుంట్ల వాగులో గల నీటిలో చనిపోయి ఉండగా గ్రామస్తుడు వంగూరి శంకరయ్య అనే వ్యక్తి చూసి మృతుని సొంత అన్న అయినా నర్సింహాకు చెప్పాడు.మృతిని అన్న నరసింహ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మునుగోడు ఎస్సై ఇరుగు రవి ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రశాంతంగా ఎన్ఎంఎంఎస్ పరీక్ష

కోదాడ, మేజర్‌న్యూస్ : పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల, కేఎస్ఎస్‌బిఎం బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ సీసీ రెడ్డి విద్యాలయంలో ఆదివారం నిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 608 మంది విద్యార్థులకు గాను 26 మంది విద్యార్థులు గైర్హాజరుకాగా, 582 పరీక్షలకు హాజరైనట్లు మండల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు.

# ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

## కళాజాత ప్రదర్శన



నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను, పనులను తెలియజేస్తూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని చిల్పకుంట్ల, తాళ్ల సింగారం గ్రామాలలో ఆదివారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ కళారూపాలు ప్రదర్శించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం అమలుచేస్తున్న 6 గ్యారంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్,రైతు భరోసా,స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ స్కూల్స్,రైతులకు రెండు లక్షల రుణమాఫీ,200 యూనిట్ల ఉచిత కరెంట్,యువతకు ఉద్యోగాలు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, స్వయం సహాయక సంఘాలకు నిధులు,గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు వంటి అనేక రకాల అభివృద్ధి పథకాలను గురించి కళారూపాల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నట్లు కళాకారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు గిలకత్తుల సుధాకర్,గంగారాం,రవిశర్మ, సాంస్కృతిక సారథి టీం లీడర్ ఈర్ల సాయి,గడ్డం ఉదయ్,వెన్నెల నాగరాజు,పాలకుర్తి శ్రీకాంత్, మాగి శంకర్,పాక ఉపేందర్, మేడిపల్లి వేణు,గజ్జి మంజుల, సిరిపొంగి రాధ,మల్లెపాక శిరీష, అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి

నూతనకల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకో వాలని పి ఎ సి ఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని మాచినపల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందని, రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో సురిగి రామచంద్రు,రవి,రామ్మల్లు, సైదులు, మల్లయ్య, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బరాబర్ మొల్ల మాంబ విగ్రహం పెట్టి తీరుతాం

## తీన్మార్ మల్లన్న

## బీసీలకు రిజర్వేషన్లు వద్దు అని చెప్పిన నేత జానారెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ అనుముల మండలం హలియా పట్టణంలో తొలి తెలుగు కవయిత్రి మొల్ల మాంబా విగ్రహ శంకుస్థాపన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,పెద్ద ఎత్తున పాల్గొన్న బీసీ నాయకులు. మొల్ల మాంబా విగ్రహంను తొలగించిన ప్లేస్ లోనే శంకుస్థాపన చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ మొల్ల మాంబ విగ్రహం పెట్టి కొబ్బరికాయ కొట్టండి. మీరు చేసిన పాపం కొంచమైనా పోతది. సమస్త బీసీలు హాజరయ్యారు. ఓట్లు మావే సీటు మావే ఏ పార్టీలోనైనా మన బీసీని గెలిపించుకుందాం అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాదివాహన అధ్యక్షులు బాలకృష్ణ. ఒట్టే జానయ్య యాదవ్. తండు సైదులు గౌడ్. చంద్రశేఖర్. కుమ్మరి సంఘం అధ్యక్షులు అర్జున్, పొదిల శీను, నల్లగొండ సుధాకర్. సురభి రాంబాబు. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ బైక్స్ వాడండి పర్యావరణాన్ని కాపాడండి




చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ ఎలక్ట్రికల్స్ బైక్స్ ను వాడండి, అదేవిధంగా పర్యావరణం కాపాడండి అని ఎడిఎంఎస్ .నిర్వాహకులు ఈడుకల్ల. భరత్ ,లక్ష్మణ్ సాగర్ అన్నారు. ఈరోజు షో రూమ్ లో కురుమ పెల్లి గ్రామానికి చెందిన కడారి .ఆంజనేయులు బండి తీసుకెళ్తున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రికల్స్ వాహనాలు వాడాలని ప్రజలకు ఎన్నో ప్రోత్సాహకాలు అందిస్తుందని వారు అన్నారు.పర్యావరణాన్ని హాని లేకుండా, ఎలక్ట్రికల్స్ వాహనాలు వాడడం వలన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వారు అన్నారు.. అదేవిధంగా ప్రజలకు డబ్బులు ఆదావుతుందని వారు అన్నారు. పర్యావరణాన్ని కాపాడాలంటే ప్రజల సహకారం తప్పనిసరి అని వారు సూచించారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన జూకంటి ప్రవీణ్

రాజాపేట,మేజర్ న్యూస్ :ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, ఓయు జేఏసీ నేతలు ఆదివారం బీర్ల నిలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు డాక్టర్ కంకల ఎలెంధర్, డాక్టర్ జంగిటి కమలాకర్,డాక్టర్ బర్ల మహేందర్,మీస వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో.. పేదలకు అన్నదానం, మహిళ కార్మికులకు చీరలు పంపిణి

## పేదల సంక్షేమమే 'ఎంఎస్ఎస్ఓ' ధ్యేయం : మైనంపల్లి హన్మంతరావు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : పేదల సంక్షేమ మే 'ఎంఎస్ఎస్ఓ' ధ్యేయమని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. పేదల సేవలోనే తనకు నిజమైన సంతృప్తి ఉందని, భవిష్యత్ లోనూ ఆ దశగానే ఎంఎస్ఎస్ ఓ ఆర్గనైజేషన్ ముందుకు వెళుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం మల్కాజిగిరి ఆనంద్ బాగ్ క్యాంపు కార్యాలయంలో తన మనవడు మైనంపల్లి క్రియాన్ష్ జన్మదినం సందర్భంగా మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ (ఎంఎస్ఎస్ ఓ) ఆధ్వర్యంలో ఆదివారం
జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య విభాగం ఆటో రిక్షా మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి వారందరి సమక్షం లో కేక్ కటింగ్ చేసి తినిపించారు. అనంతరం పేదలకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్రనాథ్, కాంగ్రెస్ నాయకులు బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్, బీకె శ్రీనివాస్, గుండా నిరంజ న్, ఎస్ ఆర్ ప్రసాద్, సంపత్ గౌడ్, పోతుల వినోద్ యాదవ్, వైనాల ప్రవీణ్,పిట్టల నాగ రాజు,సిరిగిరి రాజు,సురేష్ సింగ్, బాబు, సత్య నారాయణ, నరేందర్ గౌడ్,పీవీ సత్య నారా యణ, బాలరాజు యాదవ్, అగమయ్య, ఫరీద్,సయ్యద్ మబ్బు, కన్నా, అజమ్, నిర్మల, లాస్య,లక్ష్మి,మహాలక్ష్మి, చెన్నారెడ్డి, సురేష్ సింగ్ కన్నెమల్ల నాగరాజు, మోసిన్, వినయ్ గౌడ్, గ్యార ప్రవీణ్,కిషోర్, హరిగౌడ్ తదితరు లు పాల్గొన్నారు

# మధిర సత్యనారాయణను సత్కరించిన అరుంధతీ సేవా మండలి ప్రతినిధులు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ఃజియాగూడ ఇమాంపురాలోని నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ,సలహాదారులు వై. యాదయ్యలను చుడిబజార్‌లోని అరుంధతి సేవా మండలి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన దసరా-దీపావళి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా మధిర సత్యనారాయణ,యాదయ్యలను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం మధిర సత్యనారాయణ ,ప్రత్యేకంగా గత ఎన్నో సంవత్సరాలుగా అరుంధతి సేవా మండలి ద్వారా సేవలు అందిస్తున్న అధ్యక్షులు మిద్దె కృష్ణను ఘనంగా సత్కరించారు.

# కిడ్నాప్‌కు గురిఅయిన నెల రోజుల మగ శిశువును క్షేమంగా తల్లి చెంతకు చేర్చిన నాంపల్లి పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జహీరాబాద్ ప్రాంతానికి చెందిన బాలింత హసీనా బేగంకు పుట్టిన మగ శిశువుకు జాండీస్ రావడంతో, వైద్యంకోసం గత నెల నిలోఫర్ ఆసుపత్రికి తరలించిన మగ శిశువును కొందరు నిందితులు నాటకీయ ఫక్కీలో నాంపల్లి పోలీసులు కిడ్నాప్ చేరనుంచి మగ శిశువును రక్షించి, ఆదివారం నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు శిశువు తల్లిని పిలిపించి,నెల రోజుల మగ శిశువును అప్పగించినట్లు సైఫాబాద్ డివిజన్ ఏ.సి.పి. సంజయ్‌కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....జహీరాబాద్ శైకాపూర్‌కు చెందిన హసీనా (27),గఫూర్ దంపతులకు గత నెల 25వ తేదిన మగ శిశువుకు జన్మనిచ్చింది. శిశువు పుట్టగానే జాండీస్ సోకడంతో,స్థానిక డాక్టర్ల సలహా మేరకు శిశువు దంపతులు వైద్యంకోసం నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. ఈనెల 23వ తేదిన సాయంత్రం 4.13 గంటల సమయంలో ఓ నల్ల బుర్ఖా ధరించిన మహిళా నాటకీయ ఫక్కీలో ఆరోగ్య శ్రీ వార్డునుంచి తానే మగ శిశువు తల్లినని,తన శిశువును డిశ్చార్జ్ చేయాలంటూ పేపర్‌మీద సంతకంపెట్టి,నెల రోజుల మగ శిశువును కిడ్నాప్ చేసి అక్కడినుంచి పరారీ అయినట్లు పోలీసులు తెలిపారు. ఈలోగా మగ శిశువు తల్లి వచ్చి వార్డులో చూడగా, తన బిడ్డ కనిపించకపోయేసరికి,ఆమె వెంటనే డాక్టర్లవద్దకు వెళ్ళి ఆరా తీయగా, ఇంతకుముందు నల్ల బుర్ఖా ధరించిన మహిళావచ్చి,తానే శిశువు తల్లినంటూ డిశ్చార్జ్ పేపర్‌మీద సంతకంపెట్టి,శిశువును తీసుకెళ్ళిందని తెలపడంతో, ఒక్కసారిగా ఆ మహిళా తీవ్ర షాక్‌కు గురిఅయి,వెంటనే నాంపల్లి పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసుకున్న నాంపల్లి పోలీసులు కిడ్నాప్‌కు గురిఅయిన మగ శిశువు ఆచూకికోసం ఏకంగా ఐదు టీమ్‌లను ఏర్పాటు చేసి,మాసబ్‌ట్యాంక్‌వరకుగల అన్ని సి.సి. కెమెరాల పుటేజీలను పరిశీలించగా,అందులోనుంచి ఓ క్లూ లభించడంతో, ఆ క్లూ ఆధారంగా తమ పోలీసులు ఆ క్లూస్‌లో ఓ టి.వి.ఎస్.ఎక్స్ ఎల్. -100 -టి.ఎస్.13 ఈక్యూ-9216గల వాహనంమీద మగ శిశువును నిందితులు తరలించుకుని,బెంగుళూర్ నేషనల్ హైవే రోడ్డు ప్రయాణిస్తున్నట్లు తెలియడంతో, వెంటనే ఈ సమాచారాన్ని సెంట్రల్ జోన్ డి.సి.పి. ఆకాంక్ష్ యాదవ్ స్పందించి,గద్వాల్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్నట్లు తెలియడంతో, గద్వాల్ డి.సి.పి.కి సమాచారం అందించడం జరిగింద న్నారు. ఈ సందర్భంగా మానోపాడు,ఉండవల్లి ఎస్. పుట్టా మహేష్ గౌడ్,ఉండవల్లి ఎస్.ఐ.చంద్రకాంత్‌లు మాటూవేసి ఉండగా,మగ శిశువును కిడ్నాప్ చేసిన నిందితులు మారుతి ఓమ్నీ వాహనం నెం.ఎపి-28-ఎవి-0785 పుల్లూరు టోల్ ప్లాజావద్ద వాహనం ఆగినప్పుడు ఆ వాహనంలో నెల రోజుల మగ శిశువు కనబడడంతో, అక్కడి పోలీసు సిబ్బంది వెంటనే ఆ శిశువు ఫోటోను తీసి,శిశువు తల్లికి పంపడంతో,ఆ శిశువు తన బిడ్డయే అని తెలపడంతో, ఒక్కసారిగా,అక్కడి ఎస్.ఐ.లు కిడ్నాప్‌కు పాల్పడిన నిందితులను పట్టుకుని నాంపల్లి పోలీసులకు సమాచారం అందించగా, ఎస్.. సాయికుమార్ పోలీసు బృందం పుల్లూరు టోల్ ప్లాజాకువెళ్ళి నిందితులను అరెస్టుచేసి,ఆదివారం ఉదయం మగ శిశువును తీసుకువచ్చి,నిందితులను అరెస్టుచేసి,రిమాండ్‌కు తరలించినట్లు సైఫాబాద్ డివిజన్ ఏ.సి.పి. సంజయ్‌కుమార్ తెలిపారు. మగ శిశువును ఆసుపత్రినుంచి కిడ్నాప్‌కు ప్రయత్నించిన వారిలో నిందితులు ఏ.పి. అనంతపూర్‌లోని ముడిగుబ్బకు చెందిన షాహీన్ బేగం (28),ఫస్ట్‌ల్యాసర్ ఇందిరానగర్‌లోని పోచమ్మ బస్తీకి చెందిన అబ్దుల్లా అలియాస్ వెంకటేష్ (35), ఇదే ప్రాంతంలో నివసిస్తున్న రేష్మా అలియాస్ రేణుక (30)లుకల్సి మగ శిశువును కిడ్నాప్ చేసిన వారిలో ప్రధాన నిందితులని,వీరందరిని అరెస్టుచేసి,రిమాండ్‌కు తరలించినట్లు ఏ.సి.పి. సంజయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కిడ్నాప్‌కు గురిఅయిన మగ శిశువును క్షేమంగా కేవలం ఒకే రోజులో శిశువు తల్లికి అప్పగించడంలో మంచి ప్రతిభను కనబర్చిన నాంపల్లి ఇన్‌స్పెక్టర్ ఎం. అప్పలనాయుడు,డి.ఐ. ఎం. సైదీశ్వర్,సైఫాబాద్ ఇన్‌స్పెక్టర్ పి. రాఘవేందర్,ఎస్.ఐ. పి. సాయికుమార్, నాంపల్లి పి.ఎస్. కానిస్టేబుల్స్ డి. శాంతికుమార్,పి. ప్రదీప్,నాగరాజు,సాగర్,రవి వర్మ,సెంట్రల్ జోన్ పి.సి. దీప్‌లను ఏ.సి.పి. సంజయ్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మగ శిశువు తల్లిని పోలీస్ స్టేషన్‌కు పిలిచి, శిశువును క్షేమంగా తల్లికి అప్పగించడంతో, శిశువు తల్లి ప్రత్యేకంగా పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సుల్తాన్ బజార్ పరిధిలో పట్టుబడ్డ హవాలా డబ్బు ...

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నల్లటి బ్యాగులో అనుమానాస్పదంగా తరలిస్తున్న రూ.6 లక్షల 69 వేల హవాలా డబ్బు , మూడు సెల్‌ఫోన్లను సుల్తాన్ బజార్ పోలీస్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఏసీబీ శంకర్, ఇన్స్పెక్టర్ శ్రీనివాసాచారీ లు ఆదివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో.. సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయల్ ప్లాజా భవనానికి ఎదురుగా ఉన్న రోడ్డుపై ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా నల్లటి బ్యాగులో డబ్బును తరలిస్తున్నట్లు సమాచారం అందిందని తెలిపారు. ఎస్సై నరేష్, కానిస్టేబుల్స్ నవీన్ రెడ్డి ,దీపక్ లతో కలిసి వారిని వెంబడించి పట్టుకున్నట్టు చెప్పారు. అనంతరం వారి బ్యాగును పరిశీలించగా అందులో రూ. 6,60,000 గుర్తించాలని అన్నారు. వాటి వివరాలను అడగగా సంబంధిత పత్రాలను చూపకపోవడంతో హవాలా డబ్బుగా గుర్తించినట్టు తెలిపారు. అనంతరం వారిని స్టేషన్కు తరలించి హవాలా డబ్బును, మూడు సెల్ ఫోన్ లను వారి నుంచి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వ్యక్తుల పేర్లు సంజయ్ కుమార్ మహంకారి (43) బీమర్ బాయ్ దేవాజి బాయ్ రాజ్పుత్ (25) అర్జున్ భాయ్ చందాజీ రాజ్ పుత్ (34) లగా తెలిపారు. అనంతరం హవాలా డబ్బును అయాకార్ భవనంలోని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ కు తదుపరి పరిశోధన కొరకు అప్పగించినట్లు వారు తెలిపారు.

# 27న 'జనువాడ' 3 పుస్తకాల ఆవిష్కరణ

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ఃతెలంగాణ కవుల సంఘం(సుతారం వెంకటనారాయణ) ,కళాసూర్య కల్చరల్ ఆర్గనైజేషన్(అనుము ప్రభాకరాచారి) ఆధ్వర్యంలో ప్రముఖ కవి ,ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జనువాడ రామస్వామి రచించిన 3 పుస్తకాల ఆవిష్కరణ రవీంద్రభారతిలో ఈనెల 27 న సాయంత్రం 6గం.లకు నిర్వహించనున్నారు. 1.సుందరేశ్వర శతకం,(వెల్దండ సత్యనారాయణ కవి,ఆవిష్కర్త) 2.పద్యకవితా మురుమురాలు(ఆవిష్కర్త-పాశం యాదగిరిరావు సీనియర్ జర్నలిస్టు) 3.ఆధునికాంధ్ర సాహిత్యంలో సంస్కరణ కవిత్వము(సిద్ధాంత గ్రంథం,ఆవిష్కర్త-సుధామ కవి).4.జనువాడ ఫౌండేషన్ పోస్టర్..ఇలా 4 ఆవిష్కరణలు నిర్వహిస్తున్నారు. డా.మామిడి హరిక్రిష్ణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్,నాళేశ్వరం శంకరం తెలంగాణ రచయితల సంఘం ,విహారి సాహితీవిమర్శకులు, సీఆర్ భగవంతరావు, పాలపర్తి సంధ్యారాణి-అతిథులుగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా కవిసమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# సెయింట్ ఆన్స్ హైస్కూల్ 1999 బ్యాచ్ మాజీ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుక



హైదరాబాద్ మేజర్ న్యూస్ : సెయింట్ ఆన్స్ హైస్కూల్ 1999 బ్యాచ్‌కు చెందిన 100 మందికి పైగా మాజీ విద్యార్థులు తమ 25వ సిల్వర్ జూబ్లీ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుక వారి పాఠశాల దశలో ఏర్పడిన బంధాలను గుర్తుచేసే ఓ ప్రత్యేక సందర్భమైంది. స్నేహభావంతో, ఆత్మీయతతో నిండిన ఈ కార్యక్రమం, సెయింట్ ఆన్స్‌లో గడిచిన రోజులు వారి జీవితాల్లోని మరపురాని సంఘటనలుగా నిలిచాయనే దానికి నిదర్శనమైంది.ఈ పునఃసందడి (రీయూనియన్) సహవాసం కేవలం పాత జ్ఞాపకాలను పునరుద్ధరించే సంఘటన మాత్రమే కాదుబీ ఇది అందరి విజయాలు, సాధనలను సంబరంగా జరుపుకునే అరుదైన అవకాశం. భాగస్వాములు, ఇప్పుడు వివిధ రంగాల్లో ఘన విజయాలు సాధించిన వ్యక్తులు, తల్లిదండ్రులు, సమాజ సేవకులుగా ఉన్న వారు, వారి అనుభవాలను పంచుకున్నారు.ఈ వేడుక సెయింట్ ఆన్స్ బోధన సిబ్బంది, సిస్టర్స్ అందించిన అమూల్యమైన మార్గదర్శకతకు కృతజ్ఞతా పూర్వక నివాళి. వారి అంకిత భావం, నిబద్ధత, విద్యార్థులకు అందించిన పోషణాత్మక, స్ఫూర్తిదాయక విద్యా పర్యావరణం అందరినీ ప్రేరేపించింది."ఇది ఒక జ్ఞాపకాల పునరుజ్జీవనం మాత్రమే కాకుండా, కలిసివున్న ప్రతి ఒక్కరి విజయాల సాక్ష్యంగా నిలిచిన వేడుక" అని పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# 7వ జేసీబీ ప్రైజ్ ఫర్ లిటరేచర్ గెలుపొందిన ఉపమన్యు ఛటర్జీ రచన 'లోరెంజో సెర్చెస్ ఫర్ ది మీనింగ్ ఆఫ్ లైఫ్'



హైదరాబాద్, మేజర్ న్యూస్: స్పీకింగ్ టైగర్ బుక్స్ ప్రచురించిన ఉపమన్యు ఛటర్జీ రచించిన 'లోరెంజో సెర్చెస్ ఫర్ ది మీనింగ్ ఆఫ్ లైఫ్' అనే పుస్తకం జేసీబీ ప్రైజ్ ఫర్ లిటరేచర్ 2024 విజేతగా ప్రకటించబడింది. రూ.25 లక్షల బహుమతిని పొందింది. జేసీబీ ఇండియా ప్రధాన కార్యాలయమైన బల్లబ్‌గఢ్‌లో ఈ కార్యక్ర మం జరిగింది. 'మిర్రర్ మెల్టింగ్' పేరుతో దిల్లీ కళాకారుల ద్వయం తుక్రాల్, టాగ్రా రూపొందించిన శిల్పంతో కూడిన ప్రఖ్యాత ట్రోఫీని ఉపమన్యు ఛటర్జీకి బహుకరించారు.జేసీబీ చైర్మన్ లార్డ్ బామ్‌ఫోర్డ్ తరపున జేసీబీ ఇండియా సీఈవో %డ% ఎండీ దీపక్ శెట్టి ఈ ప్రతిష్టాత్మక అవార్డు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ దీపక్ శెట్టి మాట్లాడుతూ, "భారతీయ సాహిత్యం యొక్క భారతీయత ను వేడుక చేసుకునేందుకు లార్డ్ బామ్‌ఫోర్డ్ జేసీబీ ప్రైజ్ ఫర్ లిటరేచర్ ను రూపొందించారు. సంవత్సరా లుగా ఈ అవార్డు చాలా పరిశీలనాత్మకమైన రచనలకు ఇవ్వబడింది. ఈ సంవత్సరం కూడా అందుకు భిన్నంగా ఏమీ లేదు. మొత్తం జేసీబీ కుటుంబం తరపున ఉపమన్యు ఛటర్జీ రచన 'లోరెంజో సెర్చెస్ ఫర్ ది మీనింగ్ ఆఫ్ లైఫ్' కు అభినందనలు" అని అన్నారు."ప్రాంతీయ భాషల్లోని సమకాలీన భారతీయ సాహిత్యం పాఠకులకు అందించాల్సినవి చాలా ఉన్నాయి. అధి క నాణ్యత అనువాదాలకు మద్దతు ఇవ్వడంలో, ప్రచారం చేయడంలో ప్రచురణకర్తలు కీలక పాత్ర పోషిస్తారు, తద్వారా ఈ రచనలు పాత, యువ పాఠకులకు వారి ప్రాధాన్యతలకు సరిపోయే వేదికల ద్వారా అందుబాటు లో ఉంటాయి. సాహిత్యం రాయడం, చదవడం రెండింటిలో భారతదేశం అభివృద్ధి చెందుతున్న విధానం, ముందు ముందు మరెన్నో ఉత్తేజకరమైన పఠన అనుభవాలను వాగ్దానం చేస్తోంది" అని శెట్టి తెలిపారు.

సూర్య



# ఘనంగా గౌడ కార్తీక వనమహోత్సవం



చిలుకూరు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని నెల్లూరు నాగేశ్వరరావు మామిడి తోటలో ఆదివారం కార్తీక గౌడ వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ముందుగా ర్యాలీ నిర్వహించారు. ఊసరి చెట్టు వద్ద మహిళలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు దంపతులు పీటల మీధ కూర్చోని సత్యనారాయణ స్వామి వ్రతం చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఐక్యంగా గౌడ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పేద గౌడ కుటుంభాలకు చేయూత నివ్వాలని అన్నారు. కార్తీక వన భోజనాల సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకుట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కడియాల వెంకటేశ్వర్లు, కొండా కోటయ్య, అంబాల రాంబాబు, గుండు వెంకటేశ్వర్లు, మండవ ఉపేందర్, కొండా వెంకయ్య, మండవ అచ్చయ్య. మల్లం వెంకటేశ్వర్లు, మండవ వీరబాబు, మరీదు సైదులు, బెల్లంకొండ నాగయ్య, గౌడ కుటుంభసభ్యులు, వివిధ స్థాయి ఉద్యోగులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మండలానికి చెందిన పలువురికి

# కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు పంపిణి



చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు మండలానికి చెందిన ఐదుగురు లబ్దిదారులకు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ దగ్గర కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను కోదాడ స్థానిక ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అర్హులైన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కితా వెంకటేశ్వర్లు, కార్యదర్శి పింద్రాంతి హనుమంత రావు, నల్లబోతు సత్యనారాయణ, రాయబారపు వెంకటేశ్వర్లు, షేక్ హస్నా, గన్నా అశోక్, వేముల వెంకటేష్, పోలంపల్లి. వెంకన్న, మోతె ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు. రామాపురం గ్రామానికి చెందిన చెక్కులు పొందిన వారి వివరాలు పోలంపల్లి సుజాత, కత్తి పద్మ, మోతె లక్ష్మి, బడేటి వెంకన్న, నిదానం ముత్తయ్య, కుటుంబాలకు అందినవి.

### పేదలకు ప్రభుత్వం అందించే

# భూమిని పరిశీలిస్తున్న మండల అధ్యక్షుడు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం చేపూరు గ్రామంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన ఆరు ఎకరాల భూమిని శుభ్రం చేసి ఆర్థికంగా వెనుకబడిన వారికి పంచుటకు నిమిత్తము ఎమ్మెల్యే ఆదేశానుసారంగా అతి త్వరలో పేదలకు పట్టాలు అందజేట గురించి పరిశీలించిన మండల పార్టీ అధ్యక్షుడు తగుల్ల సర్వయ్య మరియు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేడి వెంకన్న, సీత భగవంతు పాల్గొన్నారు.

# మునుగోడులో "కలత" చెందుతున్న కళంయోధుడు

- అధికారిక ఎంఎల్ఏ పర్యటనకు కనీసం గ్రూప్‌లో ఆహ్వానం లేకపోవడం పట్ల విమర్శలు
- మండల అధికారులు సైతం అదే బాటలో
- జిల్లా, డివిజన్ అధికారులు వస్తే కనీసం సమాచారం ఇవ్వరా...?
- అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలోకి తీసుకువెళ్ళాలంటేనే ముందు మీడియాకి సమాచారం ఇవ్వాలి



మునుగోడు, మేజర్‌న్యూస్ : భారత దేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం. అసలు ప్రజాస్వామ్యం అంటే శాసన, కార్యనిర్వాహక, పార్లమెంటరీ వ్యవస్థలతో పాటు పత్రికలకు కూడా సమాన భాగస్వామ్యం కల్పించారు. దీనినే ఫోర్త్ ఎస్టేట్‌గా పిలుస్తారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా, భావప్రకటనా స్వేచ్ఛకు సారథిగా పేర్కొన్నదే పత్రిక. తర్వాత కాలంలో రూపాంతరం చెంది అనేక విభాగాలుగా అభివృద్ధి చెందింది. డిజిటల్, ప్రింట్ ,ఎలక్ట్రానిక్,ఇలా ఏ రూపంలో ఉన్నా ప్రజా ప్రయోజనమే పత్రికలకు గీటు రాయి అన్న తొలి ప్రధాని జవహర్ లాలూ నెహ్రూ మాటే ఇప్పటికీ శిరోధార్యం. అయితే రానురాను ఈ ప్రజా ప్రయోజనంలో చోటు చేసుకున్న కొన్ని మార్పుల వలన కొంత మంది రాజకీయ నాయకులు అధికారులు జర్నలిస్టులపై చిన్న చూపు చూస్తున్నారని అనడంలో అతిశయోక్తి లేదు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంటేనే రాష్ట్రంలో పెను సంచలనం. మాట ఇస్తే మడమ తిప్పని నాయకుడు. బడుగు బలహీన వర్గాలు ఆపదలో ఉండి అయ్యా మాకు ఆపద వచ్చింది అంటే ఆదుకునే మనసున్న మారాజు. తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కడలేని విధంగా బెల్ట్ షాపులను నిర్మూలించిన ఎమ్మెల్యేగా ఇప్పటికే నియోజవర్గంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న వ్యక్తి. అలాంటి ఎమ్మెల్యే అధికారిక పర్యటనకు వచ్చినపుడు జర్నలిస్టులకు కనీసం గ్రూప్ లో ఆహ్వానం పంపడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఎంఎల్ఏ పర్యటన ఉన్నప్పుడు కార్యకర్తలకు మెసేజ్ పెడుతున్నారు కానీ జర్నలిస్టులకు మాత్రం పలాన సమయానికి పలాన దగ్గర సమావేశం (ప్రైవేటు కార్యక్రమాలకు తప్ప) ఉన్నదని సమాచారం ఇవ్వడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఇది మంచి పద్ధతి కాదని మండల వ్యాప్తంగా పలువురు నాయకులు, వక్తలు, జర్నలిస్టులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇదెక్కడి సంప్రదాయామని అంటున్నారు. కనీసం గ్రూప్ లో ఆహ్వానం పంపితే అందుబాటులో అన్న జర్నలిస్టులు వస్తారు లేక అందుబాటులో లేని జర్నలిస్టులు రారు కానీ మొత్తానికి ఆహ్వానం లేకపోవడం దారుణమని వాపోతున్నారు. ఆ ఈ ఏముందిలే గ్రూప్ లో ఫోటోస్ పెట్టీ మ్యాటర్ పెడితే చాలు వాళ్ళే రాసుకుంటారులే అన్న చిన్న చూపు దోరణి అవలంబిస్తున్నట్లు సమాచారం. ఇదే అదునుగా భావించిన మండల అధికారులు సైతం జిల్లా, డివిజన్ అధికారులు వచ్చినప్పుడు మరియు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు కనీసం గ్రూపులో ఆహ్వానం పంపకపోవడం గమనార్హం. అసలు జర్నలిస్టులకు సమాచారం ఇస్తున్నారా లేదని ఎంఎల్ఏ అడుగుతున్నారా, ఒకవేళ అడిగిన ఏముందిలో గ్రూప్ లలో వేస్తే వాళ్ళే రాసుకుంటారులే అని దాటవేత దోరణి మరియు చిన్న చూపు తో వెళుతున్నారని చర్చ జరుగుతుంది. ప్రతిరోజు మన చుట్టూ జరిగే మంచి చెడులను సమాజంలో అందరి దృష్టికి తీసుకువస్తూ సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో ముందుంటూ ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక అని నిజాన్ని నిర్భయంగా వెల్లడిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకై కలమే కరవాలంగా చేసుకొని యుద్ధం చేసేదే పాత్రికేయుడు అలాంటి పాత్రికేయుడికి మునుగోడు మండలంలో చిన్న చూపు చూస్తున్నారని జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఎంఎల్ఏ మండల కేంద్రానికి అధికారిక కార్యక్రమాలకు వచ్చినప్పుడు ఎంఎల్ఏ ప్రెస్ గ్రూప్ లో జర్నలిస్టులకు కనీసం సమాచారం ఆహ్వానం పంపితే బాగుంటుందని అలాగే మండల అధికారులు సైతం గ్రూప్ లలో ఆహ్వానం పంపాలని జర్నలిస్టులు కోరుతున్నారు. ఇటీవల మండల కేంద్రంలో లక్షలు ఖర్చు పెట్టీ బారి యెత్తున ఓకార్యక్రమాన్ని నిర్వహించిన సంఘాల వారు సైతం పట్టుమని 10 కుర్చీలు జర్నలిస్టులకు మాత్రం వేయలేదని దాదాపు 3 గంటల సేపు ప్రేక్షకుల లాగ నిలబడటం మండల వ్యాప్తంగా చర్చించుకోవడం విశేషం.

# ఆక్రమణకు గురైతున్న ఫార్మేషన్ రోడ్డుపై పట్టింపు చర్యలేవీ....?

- అమలు కాని పబ్లిక్ ప్రాపర్టీస్ డ్యామేజ్ యాక్ట్ 1984
- తహసీల్దార్ ఇచ్చిన పిర్యాదు పై పోలీస్ శాఖ చర్యలు ఎక్కడ...?
- ప్రభుత్వ నిధులతో వేసిన నక్షా రోడ్డును కాపాడాలని జిల్లా అధికారులకు పిర్యాదు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చీకటి మామిడి గ్రామంలో ప్రభుత్వ నిధులతో వేసిన నక్షా బాట ఆక్రమణకు గురి అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. స్వయంగా పోలీస్ రక్షణ సహాయంతో తీసిన నక్షా బాటకే రక్షణ కరువైందని గ్రామస్తులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ నిధులతో 12 ఫెట్ల వెడల్పుతో వేసిన నక్షా రోడ్డును కొంత మంది గ్రామస్తులు ట్రాక్టర్ తో దున్నుతూ,పోవడానికి వీలులేకుండా చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో అధికారులు పబ్లిక్ ప్రాపర్టీస్ డ్యామేజ్ యాక్ట్ ను నిబంధనలను అమలు చేయడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. చీకటి మామిడి గ్రామ శివారు యందు 2017 సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రైతుల కొరకు సర్వే నెంబరు 14 ప్రక్క నుండి మొదలు కొని కొంపల్లి గ్రామ శివారు వరకు పోలీస్ రక్షణ సహాయంతో 12 ఫీట్ల నక్షా బాటను నిర్మించినారు. అట్టి బాటను చుట్టూ ప్రక్కన గల కొంత మంది రైతులు ఆక్రమించి ట్రాక్టరుతో దున్నినారని,అట్టి ఆక్రమణలను తొలగించి బాటను పునరుద్ధరణ చేయగలరని ఇటీవల కొంత మంది గ్రామస్తులు జిల్లా మరియు మండల అధికారులకు కూడా పిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేసిన మండల అధికారులు నిబంధనల ప్రకారం ప్రభుత్వ నిధులతో వేసిన నక్ష బాట ఆక్రమణకు గురి అవుతున్నదని చట్టం ప్రకారం పబ్లిక్ ప్రాపర్టీస్ డామేజ్ ఆక్ట్ 1984 ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని మండల తహసీల్దార్ పోలీసు శాఖకు ఆదేశాలు జారీ చేసినట్లు వీశ్వసనియ సమాచారం. కానీ పోలీస్ శాఖ ఇప్పటివరకు ప్రభుత్వ నక్ష బాట(ఫార్మేషన్ రోడ్డు) ఆక్రమణకు గురి చేసిన అక్రమదారులపై ఏలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు అరోపిస్తున్నారు. ఇకనైనా మండల జిల్లా అధికారులు ప్రభుత్వ నిధులతో వేసిన ప్రభుత్వ నక్ష బాటను ఆక్రమణకు గురి కాకుండా చూడాలని మరియు అట్టి బాట వెంబడి వెళుతున్న వారి పట్ల బెదిరింపులకు పాల్పడుతున్న అక్రమదారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తీగల గిరిధర్ రెడ్డి నియామకం



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీగల గిరిధర్ రెడ్డిని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమిస్తూ ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీటితోపాటు వైస్ చైర్మన్, డైరెక్టర్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా చైర్మన్ గా నియమితులైన గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నా నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, పెద్దలకు, కృతజ్ఞతలు తెలియజేశారు. మార్కెట్ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి కావలసిన అన్ని రకాల సౌకర్యాలను కల్పించడానికి అహర్నిశలు శ్రమిస్తానని వారు తెలిపారు. వీరి నియామకం పట్ల మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పార్లమెంట్ సమావేశాలకు బయలుదేరిన ఎంపి



భువనగిరి, మేజర్‌న్యూస్ : సోమవారం నుండి ఢిల్లీలో జరుగుతున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాలకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి.ఆదివారం హైద్రాబాద్‌లోని శంషాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుండి బయలు దేరినారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రేస్ నాయకులు విడ్కోలు పలికినారు.

# సమగ్ర ఇంటింటి సర్వే పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్



భువనగిరికలెక్టరేట్, మేజర్‌న్యూస్ : డోర్‌లాక్, వలసవేళ్ళిన కుటుంబ వివరాలను ఫోన్ ద్వార సేకరించాలని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైనది అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు అన్నారు. సమగ్ర ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మాటలాడుతు సమగ్ర ఇంటింటి సర్వే చివరి దశకు చేరినదని తెల్పారు. సర్వే డేటా చాల కీలకమైనదని,ఎలాంటి పోరపాట్లకు అస్కారం ఇవ్వకుడదని తెల్పారు.సర్వే సమయంలో పట్టణ,గ్రామాలలో ఇంటికి తాళం వేసి ఉన్న,అందుబాటులో లేకున్న వారి ఫోన్ నంబర్లకు కాల్ చేసి వివరాలను సేకరించాలని తెల్పారు.అదేవిదంగా కొన్ని ప్రభుత్వ హస్టలలో ఆహరం విషపూరితం అవుతున్న సందర్భంగా,అందుకు ముక్యమంత్రి రేవంత్‌రెడ్డి పాఠశాలలో పుడ్ పాయిజన్ కేసులు నమోద్ అవుతున్నాయని, ఆ పాఠశాలలో ఆహరం, పరిశుభ్రతపై యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టి పెట్టినదని, అందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందుకు పుడ్ పాయిజన్, ఆపరిశుభ్రత వంటి అంశాలకు తావులేకుండ కార్యచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబందిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెల్పారు. అనంతరం డాటా ఎంట్రీ గురించి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మటలాడుతు సేకరించిన సర్వే వివరాలను పక్కాగా ఆన్‌లైన్‌లో నమోద్ చేసేందుకు సరిపడా డేటా ఎంట్రీ ఆపరేటర్లను తీసుకొవడం జరిగినదని తెల్పారు.జిల్లా మండల స్దాయి అధికారులతో సర్యవేక్షణలో సర్వే వివరాలు నమోదు అయ్యే విధంగా తగు ఆదేశాలు ఇవ్వడం జరిగినదని తెల్పారు.స్కూల్‌లలో,హస్టలలో మోను ప్రకారం నాన్య మైన భోజనం అందించాలని ఆదేశాలు జారీ చేయడంతో పాటు, జిల్లా ఉన్న అన్ని హస్టలలో,పాఠశాలలో విద్యతో పాటు విద్యార్దులకు మోనూ ప్రకారం పోషక విలువలతో కూడిన ఫౌష్టికహరం అందేలా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని తెల్పారు.

# ఆరోగ్యశాఖ అధికారులు హస్టల్ బాట

భువనగిరి మేజర్‌న్యూస్ః శనివారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదుశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥మనోహర్ ఆద్వర్యంలో జిల్లాలోని 89 ప్రభుత్వ హస్టల్లో వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్బంగా వైద్య శిబిరాల ద్వార అన్ని హస్టల్లో పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత మరియు శీతాకాలంలో వచ్చే వ్యాధులపై హస్టల్ సిబ్బందికి, విద్యార్దుల తగిన అవగాహన కల్పిస్తూ మరియు ప్రభుత్వ హస్టల్స్‌లలో ఆరోగ్య స్దితిగతులను పరిశిలించి అవసరమైన వారికి చికిత్స నిస్తూ ఆరోగ్య సమస్యలపై అవగాహన కలిగిస్తూ,వారికి సలహలు, సూచనలు



అవసరమైన వారికి చికిత్సనిస్తూ,సూచనలు ఇవ్వడం జరిగినది.ప్రభుత్వ హస్టల్లో వంటగదిని కుడ తనిఖి చేసి వంట పాత్రలు మరియు వంట సామాగ్రి నిర్వహణపై హస్టల్‌లోని సిబ్బందికి తగిన సూచనలు మరియు సలహలు ఇచ్చారు.ఈ సందర్బంగా వివిధ శాఖల సమన్వయంతో జిల్లాలోని అన్ని హస్టల్స్‌ను పర్యవేక్షిస్తూ ఆరోగ్య సమస్యలను ఎప్పటికప్పుడు ఆరికడుతామని తెల్పారు.

# స్వర్ణగిరి స్వామి వారి ఆశీస్సులను అందుకున్న హైకోర్టు న్యాయమూర్తి



భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వర్ణగిరిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఆదివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు చెందిన న్యాయమూర్తి శ్రీ కృపాసాగర్ దర్శించుకుని,స్వామివారి ఆశీస్సులను అందుకున్నారు.అర్చకస్వాములు ప్రత్యేక పైజలు నిర్వహించి,స్వామి దీవెనలను అందించారు.అనంతరం న్యాయ మూర్తి మాటలాడుతు స్వర్ణగిరిలో కొలువైఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి తాము దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉన్నదని తెల్పారు.

అఖిలాండకోటి బ్రహ్మండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి



వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించినారు. సుప్రభాత సేవ అనంతరం శ్రీ మహలక్ష్మీ అమ్మవారు ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గొవృష్టి దర్శనాన్ని చేయించడం జరిగినది.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్యక్షేత్రంలో అఖిలాండ కోటి బ్రహ్మండ నాయకుడి అన్నప్రసాదం వితకణ లో భాగంగా శనివారం సుమారుగా 4000మంది భక్తులకు అందించారు.శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

# సియంఆర్‌ఎఫ్ చెక్కును అందజేసిన సతీష్ గౌడ్



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : తిరుమలగిరి మండలకేంద్రంలోని వెలిశాల గ్రామానికి చెందిన సాకి రాములమ్మ కు 40,000 రూపాయల సియం రిలీఫ్‌ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టి నాయకులు కుంభం సతీష్ గౌడ్ అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి అభివృద్ది ప్రదాత ఎమ్మేల్యే మందుల సామెల్ సహకారంతో చెక్కును అందజేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో చెరుకు వేణురావు,మద్రి సోమిరెడ్డి,విరారెడ్డి ,ఉప్పలయ్య,శివ,సంపత్ ,తదితరులు పాల్గోన్నారు.

# కమ్యూనిస్టుల త్యాగాలు మరువలేనివి

## సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



తిరుమలగిరి మేజర్ న్యూస్:– భారతదేశంలో కమ్యూనిస్టుల త్యాగాలు మారువలేని అని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. పార్టి వంద సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా తిరుమలగిరి మండల కౌన్సిల్ సమావేశం తోండ గ్రామంలో ఇక్బాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిదిగా వెంకటేశ్వర్లు పాల్గోని వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ,ఎన్నో నిర్బాందాలను ఎదుర్కోని దేశ వ్యాప్తంగా అనేక ప్రజాసంఘాలను ఏర్పాటు చేసుకొని అనేక పోరాటాలు ,త్యాగాలు చేసి హక్కులు సాదించుకున్న పార్టి భారతకమ్యూనిస్టు పార్టి అని అన్నారు.మలిదశ తెలంగాణ ఉద్యమంలో కమ్యూనిస్టు పార్టి పాత్ర కీలకమైనదని అన్నారు.జిల్లా వ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు ఘణంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. నల్లగోండలో డిసెంబర్ 30న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయడానికి పార్టి శ్రేణులు ఎర్ర దలమంతా కదలిరావాలని పిలుపునిచ్చారు.కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రజల ఆగ్రహానికి గురి కాకతప్పదని హెచ్చరించారు. రైతులు మిల్లులో విక్రయించిన ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో తుంగతుర్తి నియెజకవర్గ ఇన్చార్జి ఎల్లముళ యాదగిరి,ప్రజానాట్యమండలి అధ్యక్షులు జంపాల మల్లయ్య,ఫయాజ్,శ్రీకాంత్,వెంకన్న,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002 సంవత్సరంలో విద్యనభ్యసించిన 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా తమ యొక్క పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమ యొక్క అనుభవాలను పంచుకున్నారు. 23 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో సందడిగా నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు.ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థిని విద్యార్థులు మెమొంటోలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, మోహన్ రెడ్డి నల్లినీ రంజన్ రావు,లింగారెడ్డి, అచ్యుత్ రెడ్డి ఎంఈఓ కత్తుల రవీందర్,కూరేళ్ళ జ్ఞానేశ్వర్,పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, ముచ్చపోతుల రవి, ఈద ప్రవీణ్,జీడిమెట్ల రవీందర్,కోడి అర్జున్, ముచ్చపోతుల శ్రావణ్, వెంకటేశ్వర్లు, మురహరి,చిక్కుల యాదయ్య, శాంతి, అలివేలు, హంషమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పురుషుల ఆరోగ్యంపై అవగాహనకు ఎంబ్ వాక్, నిర్వహించిన ఏఐఎన్‌యూ హైటెక్ సిటీ



హైదరాబాద్,మేజర్ న్యూస్: పురుషుల ఆరోగ్యం, వ్యాధి నివారణ చర్యలు, సకాలంలో స్క్రీనింగ్, చికిత్స ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే లక్ష్యం తో నవంబర్ 24 ఆదివారం ఏషియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) హైటెక్ సిటీ బ్రాంచి నుంచి సైబర్ టవర్స్ జంక్షన్ రోడ్డు వరకు నిర్వహించిన వాకథాన్ కార్యక్రమంలో 400 మందికి పైగా ఆరోగ్య ఔత్సాహికులు, సంరక్షకులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

మువంబర్: పురుషుల ఆరోగ్య అవగాహన మాసం సందర్భంగా ఈ వాకథాన్‌ను ఏఐఎన్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించారు. హైటెక్ సిటీలోని ఏఐఎన్‌యూ ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ వైద్యులు ఈ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. 400 మంది వాలంటీర్లతో కిలోమీటర్ల దూరం ఉత్సాహంగా నడిచారు. జీవనశైలి వ్యాధులు, ప్రోస్టేట్ క్యాన్సర్, వృషణ క్యాన్సర్ వంటి యూరాలజికల్ క్యాన్సర్లపై దృష్టి సారించి పురుషుల ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే ఈ వాకథాన్ లక్ష్యం. ఏఐఎన్‌యూ హైటెక్ ఆసుపత్రి రోడ్డు నుంచి సైబర్ టవర్స్ జంక్షన్ వరకు వెళ్లి, తిరిగి ఆస్పత్రికి చేరుకున్నారు.

ప్రపంచంలోని 112 దేశాలలో పురుషులలో అత్యంత ఎక్కువగా వచ్చే క్యాన్సర్లలో ప్రోస్టేట్ క్యాన్సర్ ఒకటి. మొత్తం క్యాన్సర్లన్నింటిలో 15% ఇదే ఉంటుంది. ఇతర క్యాన్సర్లతో పోలిస్తే కొంత అసాధారణమైనప్పటికీ, వృషణ క్యాన్సర్ గణనీయమైన ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా 15 నుంచి 35సంవత్సరాల వయస్సు గల యువకులకు ఈ వ్యాధి ఎక్కువగా వస్తోంది. దీన్ని ముందుగా గుర్తించడం,సరైన చికిత్స చేయించడం చాలా ముఖ్యం. దేశంలో ఈ రకమైన క్యాన్సర్ ప్రాబల్యం, దానివల్ల వచ్చే సమస్యలను దృష్టిలో ఉంచుకుని, పురుషుల ఆరోగ్యం, ముందస్తు స్క్రీనింగ్ ప్రాధాన్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏఐఎన్‌యూ హైటెక్-సిటీ ఒక ముందడుగు వేసింది. ఈ రకమైన వాకథాన్ పురుషుల ఆరోగ్యంపై దృష్టి పెడుతుంది.

ఈ సందర్భంగా ఏఐఎన్‌యూ చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సి. మల్లికార్జున మాట్లాడుతూ, "ప్రోస్టేట్, వృషణ క్యాన్సర్లు 20 నుంచి 50 సంవత్సరాల వయస్సు మధ్యలో గల పురుషులకు వచ్చే అవకాశం చాలా ఎక్కువ. వృద్ధులలో ప్రోస్టేట్ క్యాన్సర్, యువకులు, వృద్ధులు ఇద్దరిలో వృషణ క్యాన్సర్ కనిపిస్తోంది. చాలా మంది పురుషులు తరచు మూత్రవిసర్జన, మూత్రంలో రక్తం లేదా వృషణ పరిమాణంలో మార్పుల్లాంటి ముందస్తు హెచ్చరిక సంకేతాలను పట్టించుకోరు. ఈ లక్షణాలను గుర్తించి, క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకుంటే.. చికిత్స విజయవంతం అయ్యే అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయి అని తెలిపారు. ఒత్తిడితో కూడిన

### పురుషుల ఆరోగ్య అవగాహన మాసం సందర్భంగా హెల్త్ వాక్ నిర్వహణ





జీవనశైలి పురుషుల మానసిక, శారీరక ఆరోగ్యంపై దృష్టిపెట్టాల్సిన ప్రాధాన్యాన్ని తెలియజేస్తోంది. మానసిక ఒత్తిడి వల్ల శారీరక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. వాటిలోనే ప్రోస్టేట్ సంబంధిత సమస్యలూ ఉంటాయి. వీటివల్ల మొత్తమ్మీద ఆరోగ్యం, విశ్వాసం, జీవననాణ్యత ప్రభావితం అవుతాయి. రోబోటిక్ శస్త్రచికిత్సలు, మినిమల్లీ ఇన్వేజివ్ విధానాల్లాంటి చికిత్సల్లో పురోగతి ప్రోస్టేట్ ఆరోగ్యాన్ని కాపాడడం సులభతరం చేసింది, విశ్వాసాన్ని పునరుద్ధరించింది. తక్కువ దుష్ప్రభావాలు, వేగంగా కోలుకోవడంతో మెరుగైన జీవన నాణ్యత ఉంటోందని చెప్పారు.సీఈఓ సందీప్ గూడూరు మాట్లాడుతూ,అధునాతన రోగనిర్ధారణ, చికిత్సా పద్ధతుల యుగంలో ప్రారంభదశలోనే రోగ నిర్ధారణ,చికిత్స చేయడం సాధారణంగా మారింది. అయితే.. పురుషుల ఆరోగ్యం విషయంలో మాత్రం ఇంకా అవగాహన పెరగాల్సి ఉంది. పురుషుల ఆరోగ్యం గురించి అవగాహన పెంచడానికి, ముఖ్యంగా ప్రోస్టేట్ క్యాన్సర్, వృషణ క్యాన్సర్, మానసిక ఆరోగ్యం, ఆత్మహత్య నివారణపై దృష్టి సారించడానికి ఆస్ట్రేలియాలో 2003 లో ప్రారంభమైన అటువంటి వార్షిక ప్రచార కార్యక్రమమే మువంబర్. యూరాలజికల్ సమస్యలకు ముఖ్యంగా క్యాన్సర్ చికిత్సలో ఏఐఎన్‌యూకు బలమైన నిబద్ధత ఉంది. అందువల్ల అటువంటి సందర్భాలను గుర్తించడం, అందరికీ తెలియజేయడం చాలా ముఖ్యమని మేము భావిస్తున్నాము" అన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ సామాన్య ప్రజలకు ఆసరా -కార్పొరేటర్ ధర్పల్లి



కర్నన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :సామాన్య ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో సహాయపడుతుందని జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. లింగోజిగూడ డివిజన్ సాయిరాం నగర్ కాలనీ చెందిన బాలమణి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది అట్టి ఆసుపత్రి బిల్లులతో కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డిని సంప్రదించారు. వెంటనే స్పందించిన రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని మంజూరైన 39 వేల రూపాయల చెక్కును ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పలుసం శ్రీధర్ గౌడ్, శివ గౌడ్, కందికంటి శ్రీధర్ గౌడ్, వెంకట్ రెడ్డి, వెంకట్, బాలరాజ్ పాల్గొన్నారు.

# ఈ తరం వైద్యులకు మార్గదర్శి డా.బి.కె.కుమార్

### -హెచ్.ఎం.ఎ.టి. అధ్యక్షుడు డా.కె.గోపాలకృష్ణ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ( హెచ్. ఎం. ఎ.టి ) ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని జూపల్లి బాలమ్మ ఆడిటోరియం లో ప్రముఖ హోమియో వైద్యుడు డా.బి.కె. కుమార్ స్మారక ఉపన్యాసంను ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు డా. కె. గోపాలకృష్ణ స్వాగతోపన్యాసం చేస్తూ డా. బి.కె.కుమార్ తన చివరి ఘడియల వరకు హోమియోపతి వైద్య అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా హెచ్.ఎం.ఎ.టి ద్వారా ఉచిత హోమియో వైద్య సేవలతో విశేష కృషి చేసి పేరు ప్రఖ్యాతులు గడించారని , ఈ తరం వైద్యులకు ఆదర్శమని కొనియాడారు. డా.బి.కె. కుమార్ కుటుంబ సభ్యులు ఆయన పేర ఈ స్మారక ఉపన్యాసం నిర్వహించడానికి అందిస్తున్న సహాయ , సహకారాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా బీకే కుమార్ కుమార్తె ఆనంద గౌరిని అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ ,డా.ఎస్.యస్. రఘురాం , హెచ్.ఎం. ఎ.టి. లో నిరంతరం జరిగే ఒ. పి మరియు స్పెషాలిటీ క్లినిక్ వైద్య సేవలతో పాటు , ఇతర కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆటిజం , అటెన్షన్ డెఫిక్టివ్ డిజార్డర్ మరియు అటెన్షన్ డెఫిక్టివ్ హైపర్ ఆక్టివ్ డిజార్డర్ ల చికిత్స గురించి ఆంత్రోపోసఫీ థెరపిస్ట్ శిల్పిక తురాఖియా , క్రేనియో సాక్రల్ థెరపిస్ట్ కిరణ్ తురాఖియా , టాక్ థెరపిస్ట్ కృష్ణప్రియ సాంప్రదాయ చికిత్సలతో పాటు ఇతర సహాయక చికిత్సల ప్రయోజనాల గురించి వారి అనుభవాలను తెలియజేసారు. హెచ్.ఎం. ఎ.టి.పరిశోధక విభాగం అయిన ఐ.సి.ఆర్.హెచ్. డైరెక్టర్ డా.వేణుగోపాల్ గౌరి స్వీకర్ లు మాట్లాడిన అంశాల పై విశ్లేషాత్మక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమం లో హెచ్.ఎం. ఎ.టి. గవర్నింగ్ సభ్యులు , ప్రాక్టీషనర్లు , స్పాన్సర్, ఆనంద గౌరి తదితరులు పాల్గొన్నారు. డా. చాముండేశ్వరి వ్యాఖ్యానం చేయగా, సంయుక్త కార్యదర్శి డా. గౌతం రాళ్ళబండి వందన సమర్పణ తో కార్యక్రమంను ముగించారు.

# యాంటీబయాటిక్స్ ఇష్టానుసారంగా వాడొద్దు

### ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి మైక్రోబయాలజిస్ట్ డాక్టర్ ఆర్సీ బిలోరియా సూచన



హైదరాబాద్,మేజర్ న్యూస్: కాస్త దగ్గు వస్తున్నా, గొంతులో ఇబ్బంది అనిపించినా, జ్వరం తగ్గకపోయినా చాలామంది నేరుగా మందుల దుకాణానికి వెళ్లి షాపు వాళ్లు ఇచ్చిన యాంటీ బయాటిక్స్ కొనుక్కుని వాడేస్తారు. పైగా అది కూడా పూర్తి కోర్సు కాకుండా ఒకటి లేదా రెండు రోజులు వాడి మానేస్తారు. దీనివల్ల ఇక యాంటీ బయాటిక్స్ అనేవి వివిధ రకాల వైరస్‌లు, బ్యాక్టీరియా ,ఫంగై, పరాన్న జీవుల మీద పనిచేయడం మానేస్తాయి. దీన్నే యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) అంటారు. ప్రపంచ యాంటీమైక్రోబయల్ అవగాహన వారోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రతియేటా నవంబర్ 18 నుంచి 24వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఏఎంఆర్ గురించి ప్రజలు, వైద్యులు, ప్రభుత్వ పెద్దల్లో అవగాహన పెంచి, ఏఎంఆర్ మరింత విస్తరించకుండా నియంత్రించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ వారోత్సవాల నేపథ్యంలో ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి కి చెందిన మైక్రోబయాలజిస్ట్ డాక్టర్ ఆర్సీ బిలోరియా ఈ విషయం గురించి మీడియాతో మాట్లాడుతూ, పలు సూచనలు చేశారు. ఏఎంఆర్ వల్ల ఇన్ఫెక్షన్లు ఒక పట్టాన తగ్గవు, వ్యాధులు విపరీతంగా వ్యాపించే ప్రమాదం ఉంటుంది. పలురకాల యాంటీబయాటిక్స్‌కు లొంగని జీవుల ను మల్టీడ్రగ్ రెసిస్టెంట్ జీవులు, సూపర్ బగ్స్ అంటారు. ప్రపంచంలోని టాప్10 ఆరోగ్య ముప్పుల్లో ఒకటిగా ఏఎంఆర్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. 1990 నుంచి ప్రతి యేటా సుమారు 10 లక్షల మంది ఏఎంఆర్ వల్ల మరణిస్తున్నారు. ఇప్పటికీ సరైన చర్యలు తీసుకుని దీన్ని నియంత్రించకపోతే 2050 మధ్య 4 కోట్ల మంది ఇన్ఫెక్షన్లతో మరణిస్తారని గ్లోబల్ రీసెర్చ్ ఆన్ యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ పరిశోధనలో తేలింది. ఏఎంఆర్ వల్ల చికిత్స సమర్థత తగ్గుతుంది, రోగులు ఆస్పత్రిలో.. ఐసీయూలో ఎక్కువ కాలం ఉండాలి. వైద్యం ఖర్చు పెరిగిపోతుంది, ఒకరి నుంచి మరొకరికి మల్టీడ్రగ్ రెసిస్టెంట్ బ్యాక్టీరియా వ్యాపిస్తుంది.

యాంటీబయాటిక్స్ ఇష్టారాజ్యంగా వాడడమే ఏఎంఆర్‌కు ప్రధాన కారణం అని తెలిపారు. వైద్యులు చెప్పకుండా తమంతట తామే మందుల దుకాణాలకు వెళ్లి ఏదో ఒక యాంటీబయాటిక్ కొని తెచ్చుకుని పూర్తికాలం వాడకపోవడం ఇకనైనా మానుకోవాలి. ఏరకం సమస్యకు ఏ యాంటీ బయాటిక్ వాడాలో వైద్యులు సూచిస్తారు. వాటిని అదే మోతాదులో వాళ్లు చెప్పినన్ని రోజులు వాడాలి. దీనివల్ల భావితరాలకు ప్రాణాలు కాపాడే యాంటీబయాటిక్స్‌ను అందుబాటులో ఉంచినట్లవుతుంది. లేకపోతే అవి ఇక పనిచేయడం పూర్తిగా మానేస్తాయి. వైద్యులను డిమాండ్ చేసి యాంటీబయాటిక్స్ రాయించుకోవద్దు. ఎక్కువ రోజులు వాడొద్దు. వేరేవారికి రాసిన మందులు మనం వాడడం మంచిది కాదు.దానివల్ల వ్యాధి పెరిగి, దుష్ప్రభావాలు కూడా కలగొచ్చు. ఎప్పటికప్పుడు చేతులు సబ్బు, నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. దగ్గినా, తుమ్మినా చేతులు గానీ కర్చీఫ్ గానీ అడ్డుపెట్టుకోవాలి. ఎక్కువ మంది జలుబు, దగ్గు, జ్వరం, బ్రాంకైటిస్, ఆయాసం, గొంతునొప్పి లాంటివాటికి యాంటీబయాటిక్స్ కొనుక్కుని వాడేస్తారు. కొందరు రోగులు తమ ఆర్థిక పరిస్థితి కారణంగా పూర్తి కోర్సు వాడకుండా కొంతే తీసుకుంటారు. అలాగే ఆస్పత్రిలో కూడా పూర్తి కాలం ఉండానికి తగినంత డబ్బు లేక ముందే డిశ్చార్జి అయిపోతారు. కానీ దీనివల్ల కూడా ఇన్ఫెక్షన్లు పూర్తిగా తగ్గకుండా.. యాంటీబయాటిక్స్ వాడినా లొంగని పరిస్థితి ఏర్పడుతుంది. జలుబు అనేది వైరల్ ఇన్ఫెక్షన్. దాంతోపాటు వైరస్ వల్ల వచ్చే డయేరియా కూడా దానంతట అదే తగ్గిపోతుంది. యాంటీబయాటిక్స్ అనేవి బ్యాక్టీరియా మీద పనిచేస్తాయి గానీ వైరస్‌ల మీద ప్రభావం చూపించవు. అందువల్ల జలుబు, డయేరియాలకు ఇవి వాడకూడదు. చాలావరకు బ్యాక్టీరియాలను టీకాలు నిరోధిస్తాయి. టీకాలు తీసుకుంటే ఇక చాలావరకు యాంటీబయాటిక్స్ వాడాల్సిన అవసరమే ఉండదు.

# విజయవంతమైన మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ కృతజ్ఞతా సభ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా వైద్య ఆరోగ్య శాఖలో ల్యాబ్ టెక్నీషియన్ శాశ్వత ఉద్యోగులుగా నియమిం పబడిన అందరూ ఆదివారం గాంధీ మెడికల్ కాలేజ్ అల్యుమ్ని హాల్ లో నందు కృతజ్ఞతా సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం , డా. బల్మూరి వెంకట్ లు హాజరై మాట్లాడారు. ఇలాంటి కృతజ్ఞతా సభ నిర్వహించటం మంచి ఆనవాయితీ అని, వీరంతా గత ఏడు సంవత్సరాలుగా పోరాడి కొత్తగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో ఉద్యోగులుగా నియామక పత్రాలు అందుకోవడం సంతోషదాయకం అన్నారు. మీరంతా ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. తమ సమస్యలను ప్రభుత్వంతో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వేడుకల నిర్వాహకులైన విజయ్ కుమార్, వెంకటపతి, స్రవంతి, రహీం, విజయరాజ్ ,జనార్దన్, రామారావులు తమకు అండగా నిలిచిన అతిథులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో డా. పుట్ల శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, మంచాల రవీందర్, సుదర్శన్, హరినాథ్, మహ్మద్ సలీం , రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దేవిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన శ్రీ గాయత్రినగర్ కాలనీ కార్యవర్గం

## కాలనీలో సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందజేత





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ గాయత్రినగర్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నికయిన సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గం, కాలనీ సభ్యులు బిఆర్ఎస్ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంరద్భంగా కాలనీ నూతన అధ్యక్షులు నేనావత్ సూర్యానాయక్ మాట్లాడుతూ కాలనీలో త్రీ ఫేస్ కరెంట్, నూతన ట్రాన్స్‌ఫార్మర్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ట్రంక్ లైన్, కమిటి హాల్ నిర్మాణం సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యేకు కాలనీ సభ్యులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సూర్యానాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ నూతన అధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్, ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, జనరల్ సెక్రటరీ గంగాధర్, కార్యవర్గ సభ్యులు జగదీష్ నాయక్, శ్రీకాంత్, నాగేందర్, అడ్వైజర్ సభ్యులు జగదీశ్వర్, ప్రసాద్, బసవయ్య, శివరామక్రిష్ణ, కాలనీ సభ్యులు రామకోటి, మదు, స్వామినాయక్, శర్మ, సత్యప్రసాద్, నవీన్, మక్బృద్దిన్, మకట్లల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శక్తినగర్‌లో కార్పోరేటర్ రాగుల పాదయాత్ర



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి శక్తినగర్ కాలనీలో పాదయాత్ర చేశారు. ఈసందర్భంగా కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్నాయంటు కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. కార్పోరేటర్‌గా తమ కాలనీలో మొదటగా పాదయాత్ర చేపట్టడం సంతోషదాయకమని ఈ సందర్భంగా కాలనీ వాసులు అభిప్రాయం వ్యక్తం చేశారు. వనస్థలిపురం డివిజన్ ను అన్ని విధాలుగా అబివృద్ధి చేశామని, కాలనీలలో డ్రైనేజీ, రోడ్ల సమస్యలను దశల వారిగా పరిష్కరించామని ఈ సందర్భంగా కార్పోరేటర్ తెలిపారు. కాలనీలలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో తెలుసుకొని ఎప్పటికపుడు సమస్యలను పరిష్కరించేందుకు పాదయాత్ర చేపట్టినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిదులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి డివిజన్ సమగ్రాభివృద్ధే తన ధ్యేయం : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ సమగ్రాభివృద్ధే తన ధ్యేయమని కార్పొరేటర్ శ్రవణ్ స్పష్టం చేశారు.ఆదివారం ఆయన డివిజన్ పరిధిలోని సీతారాంనగర్, బలరాం నగర్ లలోని పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో ఆయన పాల్గొని కాలనీలో నెలకొన్న సమస్యలు, పెండింగ్ అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాలనీలలో నెలకొన్న సమస్యలన్నీ దశల వారీగా పరిష్కారం చేస్తానన్నారు. అనంతరం స్థానికులతో కలిసి కాలనీలో పర్యటించిన కార్పొరేటర్, నాలా నిర్మాణ పనులు, వాటర్ వర్క్స్ కు సంబంధించిన నూతన పైప్ లైన్ నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు ఫోన్ చేసి కోరారు. అదే విధంగా నాలా క్లీనింగ్ చేయాలని, అవసరమైన చోట నూతనంగా సీసీ రోడ్డు పనులు చేపట్టాలని ఆయన జీహెచ్ఎంసి అధికారులకు సూచించారు. వీధులలో చెత్త సేకరణ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఇళ్ళలోని చెత్తను ఎక్కడ పడితే అక్కడ పార వేయకుండా, ప్రతి ఒక్కరూ స్వచ్ ఆటో కార్మికులకు మాత్రమే చెత్తను అంద చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాగ రాజ్, వెంకటేష్, రామ్ లకన్ సింగ్, వికాస్, రాజేందర్, అశోక్, కృష్ణ కుమారి, శాంతి, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యానికి సహకరించండి

**- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మన అందరి బాధ్యత**

**- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్క లంక శ్రీనివాసరావు**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఈనెల 30వ తేదీలోగా పూర్తి చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం సంసిద్ధంగా ఉందని ,అందుకు ప్రజలంతా సహకరించాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేలో సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కుల సర్వేలు విజయవంతంగా పూర్తి చేస్తున్నందుకు సిబ్బందికి తన కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికీ అనేక ప్రాంతాలలో అనేక అవసరాల నిమిత్తం బయటకు వెళ్లిన వ్యక్తులు వారిని కలుసుకోలేకపోయిన సిబ్బంది ఉన్న సంగతి తెలియ వచ్చింది. ఎవరింటికైనా సిబ్బంది రానట్లయితే తమకు సమాచారం ఇస్తే ఆయా ఇండ్లకు సిబ్బందిని పంపించే ఏర్పాట్లు పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని శ్రీనివాసరావు తెలిపారు. డిసెంబర్ 10వ తేదీలోగా అన్ని జిల్లాలలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు కంప్యూటరీకరణ చేస్తారని కొన్నిచోట్ల సర్వే పూర్తి కాకపోతే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కుటుంబాల వివరాలను సేకరిస్తున్నామని ఇప్పటికే అన్ని జిల్లాలలో 90% సర్వే పూర్తి అయిందని రంగారెడ్డి జిల్లా అందులో ముందు ఉందని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# శ్రీ శ్రీనివాసపురం కాలనీ అధ్యక్షులుగా దూసరి మధుగౌడ్

## మధుగౌడ్‌ను సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన చింతల రవికుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ శ్రీ శ్రీనివాసపురం కాలనీ అధ్యక్షులుగా దూసరి మధుగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులుగా మధుగౌడ్ ప్రమాణం స్వీకారం చేశారు. బిఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అద్యక్షులు చింతల రవికుమార్‌గుప్తా మధుగౌడ్‌ను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తనపై నమ్మకంతో తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కాలనీ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు కాలనీలో నెలకొన్న సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిదుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా ముందుకు సాగుతానని ఈ సందర్భంగా మధుగౌడ్ తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన కాలనీ పెద్దలకు, సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# నిజాం కళాశాలలో ఘనంగా ఎన్‌సిసి డే

**- ఎన్. సిసితో ఐక్యత - క్రమశిక్షణ - ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏవి రాజశేఖర్**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ఎన్. సి. సి తో ( నేషనల్ క్యాడేట్ కోర్ ) ఎన్ఎస్ఎస్ వల్ల విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు ఐక్యత భావం పెంపొందుతుందని నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. ఏవీ రాజశేఖర్ పేర్కొన్నారు. నిజాం కళాశాలలో ఎన్ సి సి డే ను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ సి సి క్యాడెట్లు పెరేడ్ తో పాటు పలు విన్యాసాలను ప్రదర్శించారు. అలాగే ఎన్ సి సి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి జాతీయ సమైక్యత, సేవాభావం, దేశ సాంస్కృతిక ఔన్నత్యం మొదలైన అంశాలపై సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏవీ రాజశేఖర్ మాట్లాడుతూ.. దేశభక్తి, సామాజిక సేవ, ఉన్నతమైన విలువలను పెంపొందించడంలో ఎన్. సి. సి తో పాటు ఎన్ఎస్ఎస్ దేశంలో కీలక పాత్ర పోషిస్తుందని కొనియాడారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొ. జి. ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రదర్శిస్తున్న ప్రతిభా పాటవాల తోపాటు జాతీయస్థాయిలో సాధిస్తున్న అవార్డులు నిజాం కళాశాలకు ఎంతో గర్వకారణం అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎన్. సి. సి కెప్టెన్ టీ గంగాధర్, ఆఫీసర్ డాక్టర్ నవీన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ వెంక టేశ్వర్లు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

# పీవీఎన్.నగర్ కాలనీలో అయ్యప్ప పడిపూజ





మల్కాజిగిరి,మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని పీవీఎన్.నగర్ కాలనీ లో బీజేవైఎం నాయకుడు పాక శివ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన అయ్యప్ప పడి పూజ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హజరై స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్తీక మాసంలో అయ్యప్ప మాలధారణ చేసి క్రమశిక్షణ తో మండలం దీక్ష పూర్తి చేసుకుని శబరిమలై అయ్యప్ప దర్శనం చేసుకోవడం నిజమైన అదృష్టమన్నారు. మల్కాజిగిరి నుండి కొంత మంది అయ్యప్ప మాల వేసుకుని పాదయాత్ర గా శబరిమల కు బయలుదేరారని వారందరు కూడా ఏటువంటి ఆటంకము లేకుండా శబరి మల చేరుకొని ఇరుముడి సమర్పించి క్షేమం గా తిరిగి రావాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్, మేకల రాము యాదవ్, బిజెపి నాయకులు రాజేష్ యాదవ్, అజిత్, సాయి తదితరులు ఉన్నారు.

# ఘనంగా కాపు సంఘం కార్తీక మాస వనబోజన మహోత్సవం

- హాజరైన స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్
- సంజయ్‌కుమార్‌ను సత్కరించిన నిర్వాహకులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలోని కాపు భవన ప్రాంగణంలో ఆదివారం కార్తీక మాస వన భోజన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పాల్గొన్న కాపు సోదరులు ఆటలు, పాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ పాల్గొని వన భోజన మహోత్సవం కార్యక్రమం అట్టహసంగా జరుగడం, పెద్ద ఎత్తున కాపు సోదరులు పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు కాపులు ఆర్ధిక, రాజకీ య రంగాల్లో మరింత ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. ఐకమత్యంతో ఉంటు ఇతర సామాజిక వర్గాలతో కూడా సాన్నిహిత్యంగా ఉంటు మంచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయని కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సంజయ్‌కుమార్‌తో పాటు కార్యక్రమంలో పాల్గొన్న వరుణ్ డెవలపర్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. రమేష్ నాయుడును నిర్వాహకులు మెమోంటో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి విజయవంతం చేసినందుకు వనస్థలిపురం కాపు సంఘం అధ్యక్షుడు ఐ. శివ కోటేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి యం. పున్నయ్య, ఉపాధ్యక్షుడు తూము నాగభూషన్‌రావు, యం. సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ తోట హనుమంతరావు, జాయింట్ సెక్రటరీ యం. జమదగ్ని, సూరిబాబులకు సంజయ్‌కుమార్ కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా కేంద్రంలో 26 నజరిగే బైక్ ర్యాలీని జయప్రదం చేయాలి




కోదాడ, మేజర్‌న్యూస్ : పట్టణంలోనిలాల్ బంగ్లాలో సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా వామపక్ష రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ దొడ్డ వెంకటయ్య పాల్గొని మాట్లాడుతూ ఈనెల 26 న, సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే బైక్ ర్యాలీని రైతులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. కేద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం గతంలో ఢిల్లీలో ఏడాదికి పైగా రైతాంగం చేసిన పోరాటంతో తలొగ్గి ఇచ్చిన హామీలను నేటి వరకు అమలు చేయలేదని, తక్షణమే ఆ హామీలను అమలు చేయాలని అన్నారు. రైతాంగానికి మద్దతు ధర చట్టబద్ధత చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, రైతుల రుణాలను మాఫీ చేయాలని, ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో చనిపోయిన అమరవీరుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటికరణ ఆపాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పొడిగించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, అధిక ధరలను తగ్గించాలని తదితర డిమాండ్లతో, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ ర్యాలీని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమట్ల వెంకటేశ్వరరావు, ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి వి నరసింహ రావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాదు, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు దేవరం వెంకటరెడ్డి, వీరాంజనేయులు, సిఐటియు జిల్లా నాయకులు ముత్యాలు, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో విశేష పూజలు

## యాదాద్రిలో భక్తజన సందోహం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : కార్తీక మాసంచివరి ఆదివారం వారం కావడంతో యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవ స్థానానికి భక్తులు పోటెత్తారు. వీకెండ్ కూడా కావడంతో హైదరాబాద్ సహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి. శివాలయం, కార్తీక దీపారాధన, వ్రత మండపాలతో పాటు కొండపై ఎక్కడ చూసినావాహనాల రద్దీ తో భక్తుల సందడే కనిపించింది. కల్యాణకట్ట, పార్కింగ్ ఏరియా, బస్ బే, దర్శన, ప్రసాద క్యూలైన్లు రద్దీగా మారాయి. దీంతో స్వామివారి దర్శనానికి 3గంటలు. స్పెషల్ దర్శనానికి రెండు గంటలకుపైగా సమయం పడుతోంది. యాదగిరిగుట్ట కార్తీకశోభ సంతరించుకుంది. భక్తులు కార్తీక దీపాలు వెలిగించుకోవడానికి కొండపైన ప్రధానాలయ ప్రాంగణం, శివాలయం,విష్ణుపుష్కరిణి, కొండ కింద వ్రత మండపం. లక్ష్మీపుష్కరిణి వద్ద దీపా రాధన స్టాళ్లు ఏర్పాటు చేశారు. భక్తులు కుటుంబ సమేతంగా కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల వెంట తెచ్చుకున్న వాహనాలతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి.

# తాజ్‌పూర్‌లో దేవాదాయ శాఖ ఎక్స్ అధ్యక్షతన సర్పంచుల కమిటీ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆదివారం తాజ్ పూర్ మన గ్రామంలో దేవాదాయ శాఖ కమిటీ Ex సర్పంచుల అధ్యక్షతన కమిటీ వేయడం జరిగినది. అట్టి కమిటీకి గౌరవ అధ్యక్షులుగా మాజీ సర్పంచులు ఓరుగంటి నాగయ్య గౌడ్ బొమ్మరపు సురేష్ అధ్యక్షులు ర్యకల శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా -వరుగంటి వేణు పండుగ కిరణ్ బొమ్మారపు బాలరాజ్ ఓరుగంటి అఖిల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి - వరుగంటి రమేష్ గౌడ్, కోశాధికారి - రాంపలి అరుణ్ గంజి సందీప్, సహాయ కార్యదర్శి - వరుగంటి సుధీర్ గౌడ్ రాంపల్లి అనిల్ సలహాదారులు, వరుగంటి కృష్ణ రాంపల్లి అజయ్ బింగి పాండు రాంపల్లి నాగరాజు గుండ్లపల్లి భరత్ ఓరుగంటి సాయి కొంపల్లి ప్రసాద్ ఎన్నికయ్యారు. వీరు పార్టీలకు అతీతంగా గ్రామ దేవాలయాలను అన్ని విధాల అభివృద్ధి చేయుటకు మనస్ఫూర్తిగా ఇట్టి కమిటీలో చేరినారు.

# రజక సంఘం మండల అధ్యక్షుడుగా కొమ్మరాజునరసయ్య



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : గరిడేపల్లి మండల రజక సంఘం అధ్యక్షునిగా మండలం లోని తాళ్ల మల్కాపురం గ్రామానికి చెందిన కొమ్మరాజు నరసయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండల కేంద్రమైన గరిడేపల్లిలో నియామక పత్రాన్ని రజక సంఘం అధ్యక్షులు కొమ్మరాజు లక్ష్మయ్య అందజేశారు. ఈసందర్భంగా కొమరాజు నర్సయ్య తనపై నమ్మకంతో ఇట్టి బాధ్యతలు అప్పగించి నందుకు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రజక సంఘం అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కొమ రాజు వెంకటేశ్వర్లు, నరేష్ గోపాలంక రాములు అంజయ్య మంగళగిరి నాగ రాజు సైదులు రామకృష్ణ వెంకన్న బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్లలో కమ్మ సంఘం కార్తీక వనభోజన మహోత్సవం



నేరేడుచర్ల, మేజర్ న్యూస్ : కాకతీయ కమ్మ సంఘం వన భోజన మహోత్సవాన్ని ఆదివారం ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక ఎస్కేఎస్ పంక్షన్ హాల్ ఏర్పాటు చేసుకున్న కమ్మ సంఘం ద్వితీయ కార్తీక మాస మహోత్సవానికి నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి మండలాల్లోని కమ్మ సంఘం నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వివిద రకాల ఆట, పాటలతో కాలక్షేపంగా రోజంతా సంతోషంగా గడిపారు. అనంతరం సామూహికంగా బోజనాలు చేశారు. కార్యక్రమంలో రావులపల్లి ప్రసాద్, చలసాని శ్రీనివాసరావు, నాగండ్ల శ్రీధర్, పాతూరి శ్రీనివాస్, సుంకర క్రాంతికుమార్, సుంకర ప్రదీప్తి, నిమ్మలగడ్డ సుబ్బారావు, అన్నపూర్ణ, వల్లంపట్ల లచ్చయ్య, నామా సత్యనారాయణ, ప్రసాద్, కట్టా రామారావు, పారేపల్లి సత్యనారాయణ, శేషగిరి, తిరుపతమ్మ, రవి, సురేశ్, మోహన్రావు, శేఖర్, వెంగళరావు, నారాయణ, నాగేవేణి, మాధవరావు, చిట్టిబాబు, వెంకటేశ్వరావు, సతీస్, సావిత్రి శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## రాష్ట్ర ఉపాధ్యక్షుడు జేవిఆర్



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 3 వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు, ఆయన ఆదివారం నేరేడుచర్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన తెలంగాణ మున్నూరు కాపు వన సమారాధన మహోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో, సాధనలో మున్నూరు కాపులు ప్రముఖ పాత్ర పోషించిన విషయాన్ని గుర్తు చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఇప్పటివరకు ప్రత్యేక కార్పొరేషన్ ప్రత్యేక నిధులు విడుదల చేయలేదని పేర్కొన్నారు, ఇటీవల రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య ఆధ్వర్యంలో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా అమలు చేస్తామని హామీ ఇచ్చారని స్థానిక సంస్థల ఎన్నికలలోపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయకపోతే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు, మున్నూరు కాపులకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఏర్పడిన తర్వాత కూడా అన్యాయం జరుగుతుందని విచారణ వ్యక్తం చేశారు, ఇటీవల బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతి జిల్లాకు 2 ఎకరాల భూమి 2 కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించినప్పటికీ అమలకు నోచుకోలేదని ఆరోపించారు, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగలమా న్యాయబద్ధంగా జరగాలని ఆకాంక్షించారు, కులదరణ తర్వాత అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ సమావేశంలో లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఊసరఘు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయనాయుడు, ఐజేయు జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షుడు బాలా వెంకటేశ్వర్లు, పట్టణ గౌరవ అధ్యక్షుడు అంబటి నాగేశ్వరరావు, మండల గౌరవ అధ్యక్షుడు తేరాల వెంకటేశ్వర్లు, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు వెన్నం సురేష్, అంబటి గోపయ్య యడ్ల వీరయ్య సోమగాని ప్రసాద్ పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : రెడ్డి జనసేన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాగార్జునసాగర్‌లో కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మహిళలు ఉసిరి చెట్టుకు వన పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జన సేవా సంఘం నాయకులతోపాటు, హిల్ కాలనీ, పైలాన్ కాలనీలకు సంబంధించిన రెడ్డి కులస్తులంతా కుటుంబ సమేతంగా కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.